www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 29 నవంబర్ 2025

5

పశ్చిమ గోదావరి

ఫ్రైడే డ్రై డే ఆచరించాలి

ఉండి: దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అవగాహన కలిగించేందుకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎంఎస్ఎన్.మూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పులూరు గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని యండగండి పిహెచ్సి వైద్యులు డాక్టర్ బెన్నీ శామ్యూల్ రాజ్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లోనూ, మురుగు బోదెల్లోనూ దోమలు చేరి వైరల్ జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలను తీసుకొస్తాయన్నారు. గతంలో వైరల్ జ్వరం వస్తే మందులు వాడినా, వాడకున్నా 3, 4 రోజుల్లో తగ్గేదని ప్రస్తుతం 7 నుంచి 10 రోజులు ఉంటూ జనాలను సతమతం చేస్తున్నాయన్నారు. ఈ సమయంలో సీజనల్ ఫ్లూ సాధారణంగా వస్తుందని, ఇప్పుడు వచ్చే దగ్గు, జలుబు ఎక్కువ రోజులు ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నాయని తెలిపారు. ఎక్కువ మంది గొంతు నొప్పితో బాధపడుతున్నారన్నారు. దీనికి అపోహ చెందాల్సిన పనిలేదని తెలిపారు. ఎపిడిమెలజిస్ట్ జి.సుభాష్, సిహెచ్ఒ జి.వెంకటేశ్వర్లు, పిహెచ్సి సిబ్బంది ఉన్నారు.



'పోలవరం' లేని జిల్లా..!

జిల్లాల మార్పులు, చేర్పులపై జనాల్లో తీవ్ర చర్చ - పోలవరం జిల్లా ఏర్పాటుపై హర్షం

ఏలూరు జిల్లాలోని ఆదివాసీ మండలాలను విస్మరించడంపై విమర్శలు - కైకలూరు, నూజివీడు నియోజకవర్గాల్లో అసంతృప్తి జ్వాలలు

అభ్యంతరాలు సమర్పించేందుకు అంతా సన్నద్ధం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లాల మార్పులు, చేర్పులపై జనాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీకి.. ప్రస్తుతం ఇచ్చిన నోటిఫికేషన్కు ఏమాత్రం సంబంధం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాల మార్పులు, చేర్పులకు సంబంధించి ప్రభుత్వం గురువారం ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. అభ్యంతరాలు, సూచనల స్వీకరణకు 30 రోజుల గడువిచ్చింది. ఏలూరు జిల్లాకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు గెజిట్లో లేకపోవడంతో నిరసనల జ్వాలలు రేగుతున్నాయి. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాలను కలిపి పోలవరం జిల్లాగా ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లో రంపచోడవరం జిల్లా కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంది. దీనిపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నా కొత్తగా ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గ ప్రస్తావనగాని, ఆదివాసీ ప్రాంతాల చేర్పునకు సంబంధించిన ఊసుగాని ఏమీ లేకుండాపోయింది. దీంతో ఆదివాసీ ప్రాంతంతో ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లాలో పోలవరం లేకపోవడం ఏమిటనే ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది. జిల్లాలోని పోలవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాలో కలపాలనే డిమాండ్ పెద్దఎత్తున విన్పిస్తోంది. ఆదివాసీ ప్రాంతాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న జిల్లాలో ఆదివాసీలు ఉంటే కొంతమేర న్యాయం జరిగే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పోలవరం ప్రాజెక్టుతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను పూర్తిగా ముంపునకు గురవుతున్నాయి. అక్కడి ఆదివాసీ కుటుంబాలను జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, పోలవరం మండలాల్లో నిర్వాసిత కాలనీలు ఏర్పాటు చేసి తరలించారు. భూమికి భూమి కూడా ఆయా ప్రాంతాల్లోనే ఇచ్చారు. నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోలవరం జిల్లాలో కలిపితే నిర్వాసితుల సమస్యలపై అధికారులు త్వరితగతిన స్పందించే అవకాశం ఉంటుంది. పోలవరం నియోజకవర్గాన్ని మొత్తం పోలవరం జిల్లాలో కలపాలనే డిమాండ్ ఒకవైపు, ఆదివాసీ ప్రాంతాలైనా నూతన పోలవరం జిల్లాలో కలపాలనే మరో చర్చ సాగుతోంది. దీనిపై కలెక్టర్లకు తమ అభ్యంతరాలను తెలిపేందుకు పలు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు సైతం సిద్ధమవుతున్నాయి. అభ్యంతరాలు స్వీకరించిన తర్వాత ఫైనల్ గెజిట్లో మార్పులు, చేర్పులపై ప్రభుత్వం ఏనిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాలి.

నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లో అసంతృప్తి జ్వాలలు

2024 ఎన్నికల సందర్భంగా నూజివీడులో జరిగిన బహిరంగసభలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టిఆర్ జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చారు. జిల్లాల విభజన సందర్భంగాను నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టిఆర్ జిల్లాలో కలపాలని అక్కడి ప్రజలు నిరసన దీక్షలు సాగించిన పరిస్థితి సాగింది. జిల్లాల మార్పులకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లో నూజివీడు నియోజకవర్గంపై ఎటువంటి ప్రస్తావన లేదు. దీంతో అక్కడి ప్రజల్లో నిరసన జ్వాలలు మిన్నంటుతున్నాయి. జెఎసి ఆధ్వర్యంలో మరోసారి నిరసన దీక్షలు సాగుతున్నాయి. కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలో కలపాలని అక్కడి ప్రజలు బలంగా కోరుతున్నారు. స్థానిక ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్తోపాటు అనేక మంది కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణాలో కలపాలంటూ మంత్రుల కమిటీకి వినతులు సైతం ఇచ్చారు. ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్లో కైకలూరు నియోజకవర్గ ప్రస్తావన కూడా లేకుండాపోయింది. దీంతో అక్కడి ప్రజల్లో తీవ్ర ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం హామీ ఇచ్చి తమను మోసగించిందనే అభిప్రాయం అక్కడి ప్రజల్లో నెలకొంది. నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలను విడదీస్తే ఏలూరు జిల్లా అతి చిన్నదిగా మారుతుందనే అభిప్రాయంతో ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు రాజకీయ నేతల్లో చర్చ సాగుతోంది. నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున అభ్యంతరాలను జిల్లా కలెక్టర్లకు అందించేందుకు అక్కడి ప్రజలు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం విడుదల చేసే ఫైనల్ గెజిట్లో ఎటువంటి మార్పులు, చేర్పులు ఉంటాయో వేచిచూడాలి.

సాగుకు అండగా సాంకేతికత

కలెక్టర్ చదలవాడ నాగరాణి


అత్తిలి: పాలూరులో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - అత్తిలి

వ్యవసాయ సాగులో సాంకేతికతను సద్వినియోగం చేసుకుని రైతులు మెరుగైన దిగుబడులు సాధించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఇప్పటికే రైతులు డ్రోన్లు వినియోగిస్తూ ఖర్చులు తగ్గించుకుంటున్నారని తెలిపారు. అత్తిలి మండలం పాలూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలపై రైతులు దృష్టి సారించాలని కోరారు. దీనికి సంబంధించి పలువురు అభ్యుదయ రైతులు ఇప్పటికే అరుదైన పూలు పండిస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారని తెలిపారు. జిల్లాలో అత్యధికంగా వరి సాగు చేస్తున్నప్పటికీ ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాత సుఖీభవ పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 1.03 లక్షల మందికి రూ.68.73 కోట్లు మేర వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. తణుకు నియోజకవర్గంలో 18 వేల మందికి రూ.22 కోట్లు అందజేసినట్లు తెలిపారు. రైతులు సాగునీటిని సద్వినియోగం చేసుకోవడంతోపాటు ఎప్పటికప్పుడు కాల్వలు ప్రక్షాళన చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో గత సీజన్లో ఏడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. ఎంఎల్ఎ రాధాకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. వైసిపి పాలనలో ఐదేళ్లపాటు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కనీసం నీటిసంఘాలు ఏర్పాటు చేయకుండా, కాలువల మరమ్మతులు చేయకుండా, సాగునీటిని సకాలంలో అందించకుండా ఇబ్బందుల పాల్జేశారని ఆరోపించారు. కనీసం గోనె సంచులు ఇవ్వకుండా తేమ శాతం పేరుతో రెండు మూడు కేజీలు తరుగు వేశారని గుర్తు చేశారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

1 నుంచి ఉండి రైల్వేగేటు మూత

ప్రత్యామ్నాయ మార్గాలు సరిగా లేక జనానికి కష్టాలే!

పజాశక్తి - ఉండి

ఆర్ఒబి నిర్మాణ పనుల్లో భాగంగా ఉండి రైల్వేగేటును డిసెంబర్ ఒకటో తేదీ నుంచి 20వ తేదీ వరకు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో సుమారు పది రోజులపాటు రైల్వే గేటును మూసివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడిన సంగతి తెలిసిందే. ద్విచక్ర వాహనదారులకైనా కొంత మార్గం చూపించాలని పలువురు కోరుతున్నారు. అయినప్పటికీ అధికారులు అటువంటి చర్యలేమీ లేకుండానే 20 రోజులపాటు రైల్వేగేటును మూసివేస్తున్నట్లు ప్రకటించారు. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే 165వ జాతీయ రహదారి మూసివేయడంతో ద్విచక్ర వాహనదారులు సుమారు ఎనిమిది కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి ఉండి మెయిన్ సెంటర్కు రావాల్సి ఉంది. గతంలో ఉన్న ప్రత్యామ్నాయ మార్గాన్ని మూసివేశారని, ఆ మార్గం పునరుద్ధరిస్తే ద్విచక్ర వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పెద్దపుల్లేరు నుంచి వాంద్రం మీదుగా ఉండి వైపు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతనడంతో వాహనాలు సైతం దెబ్బతింటున్నాయని పలువురు వాపోతున్నారు.

లేబర్ కోడ్ల రద్దుకు సమరశీల పోరాటాలు

సిఐటియు ఆధ్వర్యాన కొనసాగిన నిరసనలు

తణుకులో..

ప్రజాశక్తి - తణుకు

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి శాపంలాంటివని, వాటి రద్దు కోసం సమరశీల పోరాటాలు సాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ గత చరిత్ర పరిశీలిస్తే కార్మిక వర్గం పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుందన్నారు. మోడీ ప్రభుత్వానికి దేశంలోని కార్మికులకు హక్కులు లేకుండా చేసి, కార్పొరేట్ల ప్రయోజనాలు కోసం తహతహలాడటం శోచనీయమన్నారు. కార్మికులకు లేబర్ కోడ్లు బాగా ఉపయోగమంటున్న మోడీ, చంద్రబాబు మరి కార్మిక సంఘాలతో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. లేబర్ కోడ్లు వద్దని అన్ని కార్మిక సంఘాలు చెప్పినా మోడీ ప్రభుత్వం అమలు చేయడం అంటే కార్మికులను కార్పొరేట్లకు బానిసలుగా మార్చడమేనన్నారు. కార్మికులు తమ హక్కులు మళ్లీ సాధించుకోవాలంటే పోరాటం ఒక్కటే మార్గమని ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.రమేష్, సిహెచ్.రామకృష్ణ, శ్రీరామ్, మహేష్, గార రంగారావు, శ్రీధర్, మోహన్, నరేష్, శివకుమార్, బక్షాలి, మూర్తి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తపాలెం సచివాలయం వద్ద శుక్రవారం అంగన్వాడీలు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు జి.పెద్దింట్లు, ఎ.సీత, కె.కామాక్షి, బి.రంగనాయకమ్మ, పి.మంగ, ఎ.కళావతి పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు వేయాలని సిపిఎం పాదయాత్ర

పాదయాత్రలో నినదిస్తున్న నేతలు, గ్రామస్తులు

ప్రజాశక్తి - వీరవాసరం

నౌడూరు నుంచి కొండేపూడి వరకు సిమెంట్ రోడ్డు వేయాలని కోరుతూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. శుక్రవారం నవుడూరు గ్రంథాలయం సెంటర్ నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. పాదయాత్రను సిపిఎం సానుభూతిపరులు మరిడి వెంకటరత్నం, బొల్లంపల్లి సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి జుత్తిగ నరసింహామూర్తి మాట్లాడుతూ నౌడూరు నుంచి కొండేపూడి వరకు రోడ్డు నిర్మాణం కోసం అనేకసార్లు ఆందోళన చేశామని, ప్రభుత్వం దృష్టిలోనూ పెట్టామని గుర్తు చేశారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. కనీసం మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో పెద్దపెద్ద గోతులు పడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వాహనదారులు గోతుల్లో పడి నష్టపోతున్నారని తెలిపారు. మండలంలో నవుడూరు నుంచి మడుగుపోలవరం లంక, తోలేరు రోడ్డు, వీరవాసరం, బాలేపల్లి, పెర్కిపాలెం తదితర రోడ్లన్నీ 2020 తర్వాత వేయలేదన్నారు. అప్పటి నుంచి సిపిఎం ఆధ్వర్యంలో నిరసనలు, ధర్నాలు ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. సూపర్ సిక్స్ పేరుతో రకరకాల పథకాలు పెడుతున్నామని చెబుతున్న పాలకులు, ప్రజలు అత్యంత కీలకంగా భావించే రోడ్లపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో పెద్దపెద్ద మాటలు చెబుతున్న పాలకులు సూపర్ సిక్స్ పథకాలు అంటూ 18 నెలలు గడిపింది తప్ప రోడ్ల కోసం నిధులు కేటాయించకపోవడం వల్ల ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రోడ్లపై దృష్టి పెట్టి తక్షణమే నిర్మాణ కార్యక్రమాలు చేపట్టాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.ఆంజనేయులు, యాళ్లబండి నారాయణమూర్తి, అయినంపూడి బాబూరావు, తాళ్లూరి రాము, కిలాడి సత్యనారాయణ, పాలా కోటేశ్వరరావు, జుత్తిగ శ్రీనివాస్, మైలవరపు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవొచ్చు

రైతులు అప్రమత్తంగా ఉండాలి

జాయింట్ కలెక్టర్ రాహుల్కుమార్రెడ్డి

గోనె సంచులను పరిశీలిస్తున్న జెసి

ప్రజాశక్తి - గణపవరం

దిత్వా తుపాను కారణంగా జిల్లాలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్కుమార్రెడ్డి అన్నారు. శుక్రవారం జల్లికొమ్మర రైతుసేవా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు గోనె సంచులకు సంబంధించిన ట్రక్షీట్లను పరిశీలించారు. ట్రక్ షీట్ వెనుకభాగంలో తేమ శాతం నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రైతులు బరకాలు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. రైతులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా గోనె సంచులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎమ్డి.ఇబ్రహీం, డిఎస్ఒ ఎన్.సరోజ, ఎఎస్ఒ ఎం.రవికాంత్, తహశీల్దార్ వైకెవి.అప్పారావు, ఎఒ ప్రసాద్, గ్రామ సర్పంచి కె.వెంకటరత్నం, కార్యదర్శి జాషువా, రైతులు పాల్గొన్నారు.

రోగులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు

కలెక్టర్ నాగరాణి

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తణుకు

తణుకు జిల్లా ఆస్పత్రికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ రోగులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. తొలుత ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.సాయికిరణ్ గత సమావేశంలో నమోదు చేసిన అంశాలపై తీసుకున్న చర్యలను కమిటీకి వివరించారు. అనంతరం కమిటీ ఆమోదానికి ఉంచిన 21 అంశాలపై చర్చించారు. కొన్ని పనులకు ఆమోదం తెలుపగా, ఒక అంశానికి సంబంధించి వివరాలు సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన పనులు సుమారు 90 శాతం వరకు పూర్తయ్యాయని, మిగిలిన పనులు కూడా త్వరలో పూర్తి చేస్తారన్నారు. ప్రధానంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రతి పనినీ కమిటీ సభ్యులతో చర్చించి ఆమోదం పొందిన తర్వాతే చేపట్టాలని సూచించారు. త్వరలోనే బ్లడ్ బ్యాంకును అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఖాళీగా ఉన్న రేడియోలజిస్ట్ పోస్టును త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. ఆసుపత్రిలో ప్రధాన విభాగాల్లో వైద్యుల కొరతపై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి లేఖరాసి భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. క్యాజువాల్టీకి సరైన ప్రవేశం లేదని, ఎంఎల్ఎ తెలిపిన మేరకు నేరుగా క్యాజువాలిటీకి చేరుకునేలా మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డ్రెయినేజీ, ఎలక్ట్రికల్ పనులతోపాటు డోర్స్, కిటికీల మరమ్మతులనూ చేపడతామన్నారు. అనంతరం తల్లీ పిల్లల విభాగాన్ని, మహిళా వార్డులను పరిశీలించి ఆసుపత్రి సూపరింటెండెంట్కు పలు ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో ప్రసవాలు బాగా పెరిగినందుకు ఆసుపత్రి సూపరింటెండెంట్ను కలెక్టర్ అభినందించారు. సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్డిఒ ఖతీబ్ కౌసర్భానో, డిసిహెచ్ఎస్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, డిఎంహెచ్ఒ డాక్టర్ బి.గీతాబాయి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.సాయికిరణ్, ఎపిఎంఎస్ఐడిసి ఇయుఎస్ వై.రాజాబాబు, ఆర్ఎంఒ డాక్టర్ ఎవిఎస్ తాతారావు, కమిటీ సభ్యులు డాక్టర్ అయేషాఖాన్, కె.కిరణ్మయి. వి.గంగారావు, సుంకర ప్రసాద్, ఆసుపత్రి ఎఒ షణ్ముఖరెడ్డి, తహశీల్దార్ డివిఎస్.అశోక్వర్మ పాల్గొన్నారు.

మహిళలపై హింస, దూషణ అరికట్టాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సందక ఉదయకుమారి

ప్రజాశక్తి - ఆకివీడు

మాట్లాడుతున్న ఐద్వా నేత

మహిళలు పలు రకాలుగా హింసలకు, అత్యాచారాలకు గురవుతున్నారని, వీటిని అరికట్టవలసిన అవసరం తక్షణం ఉందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సందక ఉదయ కుమారి అన్నారు. ఈనెల 25 నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు హింసా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమస్యలపై సెమినార్స్ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో భాగంగా మండలంలోని దుంపగడపలోని ఎకెపిఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సెమినార్ నిర్వహించారు. ఐద్వా పట్టణ అధ్యక్షురాలు డోకర్ లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఉదయకుమారి మాట్లాడారు. మహిళలు ఇంటా బయట కూడా అనేక రూపాల్లో హింసలకు, దూషణలకు, అత్యాచారాలకు, హత్యలకు గురవుతున్నారన్నారు. వీటిని అరికట్టాలనే లక్ష్యంతో తమ సంఘం పనిచేస్తోందన్నారు. మనం సాధించుకున్న చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని విద్యార్థులతో ఐద్వా భాగస్వామ్యం అవుతోందన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణను అలవర్చుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కూడా మంచి పేరు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో రాబోయే తరానికి మీరే రథసారథులుగా ఉండాలన్నారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ మనం పోరాటం చేసి న్యాయం జరిగే వరకూ వారికి అండగా నిలబడతామని ఆమె విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో బోటనీ అధ్యాపకురాలు సంధ్య, కెమిస్ట్రీ అధ్యాపకురాలు నందిని పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలు పాటించాలి

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాయక్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పట్టణ స్కూల్, కాలేజీ బస్సు యజమాన్యాలు భద్రత ప్రమాణాలు పాటించాలని తాడేపల్లిగూడెం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాయక్ సూచించారు. రాష్ట్ర రవాణా కమిషనర్, జిల్లా రవాణా శాఖ అధికారి, భీమవరం వారి ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాయక్ సిబ్బందితో కలిసి శుక్రవారం పట్టణ పరిధిలో ఉన్న స్కూల్, కాలేజీ బస్సుల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాజమాన్యం వారికి నెలరోజులు ముందుగా బస్సులను కండిషన్స్ ఉంచాలని తెలియజేయడమైనదన్నారు. దానిలో భాగంగా శుక్రవారం తనిఖీలు నిర్వహించగా 35 బస్సులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిలో 15 బస్సులు సరైన కండిషన్లో, రోడ్ సేఫ్టీ నామ్స్ ప్రకారం లేనందున బస్సు యాజమాన్యానికి నోటీసులు పంపించడమైనదన్నారు. నోటీసు అందిన ఏడు రోజుల్లో బస్సును పూర్తిగా కండిషన్లో ఉంచాలని, తదుపరి మరోసారి బస్సును చెక్ చేయడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత కండిషన్లో లేకపోతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలు ప్రయాణం చేయు బస్సు కండిషన్ పరిశీలించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బస్సు ప్రమాదాలు-వాటి నివారణపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో భీమవరం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎన్ కళాశాలకు ఎంతో గుర్తింపు

రూ.2 కోట్లతో హాస్టల్ భవనం ప్రారంభం

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి, విప్

ప్రజాశక్తి - నరసాపురం

విద్యాపరంగా వైఎన్ కళాశాలకు ఎంతో చరిత్ర ఉందని మెగాస్టార్, రెబల్ స్టార్, దాసరి వంటి హిరో దర్శకులతో పాటు ఎంతో మంది హైకోర్టు న్యాయమూర్తులు, మేధావులు ఈ కళాశాలలో చదివి ఉన్నతస్థితిలో ఉన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఈ కాలేజీ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ చెప్పారు. శుక్రవారం కాలేజీలో రూ.2 కోట్లతో చేపట్టిన హాస్టల్ భవనాన్ని ప్రభుత్వ విప్ నాయకర్తో కలిసి ఆయన ప్రారంభించారు. కాలేజీలో వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పశ్చిమ అంటేనే విద్యాహబ్ అన్నారు. నరసాపురం వైఎన్, భీమవరం డిఎన్ఆర్, ఏలూరు సిఆర్ వంటి కళాశాలలతో రాష్ట్రంలోనే పశ్చిమకు విద్యాపరంగా మంచి గుర్తింపు వచ్చిందన్నారు. అది ఇంకా కొనసాగుతుందన్నారు. బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ విద్యకు, క్రమశిక్షణకు వైఎన్ మారుపేరనన్నారు. దానికి కళాశాల పాలకవర్గం నిబద్ధతే కారణమన్నారు. కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ కార్పొరేట్ కాలేజీలకు దీటుగా బోధనలు ఉండటం వల్లే నేటికి కాలేజ్ క్రేజ్ తగ్గలేదన్నారు. మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు, టిడిపి ఇన్ఛార్జి రామరాజు, డిసిఎంఎస్ ఛైర్మన్ చాగంటి చిన్నలు మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు విద్య బోధనలు చేసి ఉన్నతస్థితికి తీసుకొచ్చిన ఘనత వైఎన్కు ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, మున్సిపల్ చైర్పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, కోటిపల్లి వెంకటేశ్వరావు, మాదంశెట్టి కోటేశ్వరరావు, ఘంటా కృష్ణ పాల్గొన్నారు.

పిపిపి పద్ధతిలో పేదలకు వైద్యం దూరం

మాజీ మంత్రి బొత్స

ప్రజాశక్తి - పాలకొల్లు

పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులు దగ్గర్లో ఉంటే విద్య, వైద్యం అన్ని తరగతులకు లభిస్తుందనే మాజీ సిఎం జగన్ రాష్ట్రంలో వైద్య కళాశాలల నిర్మాణం ప్రారంభించారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం పాలకొల్లులోని మినీ అడబాలలో జరిగిన వైసిపి జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సామాన్యులకు వైద్యం లభించకపోయినా, వైద్య సీట్లు లభించకపోయిన పర్వాలేదనే ఉద్దేశంతో పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలల నిర్మాణం చేపడుతున్నారని విమర్శించారు. ఇటీవల కరోనా సమయంలో పేద ప్రజలను ఆదుకున్నది ప్రభుత్వ వైద్యులే అన్నారు. కరోనా సమయంలో ప్రయివేట్ ఆస్పత్రిలో లక్షలు గుంజారని, అయినా ప్రాణాలు కాపాడలేకపోయారని, ఇటువంటి పరిస్థితి ముందు ముందు ఎదురుకాకుండా పేద ప్రజలకు ఆయా సొంత జిల్లాలోనే వైద్యం లభించేలా రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు జగన్ ప్రారంభించారని చెప్పారు. అయితే జగన్ చేపట్టిన కార్యక్రమాలు పూర్తిచేస్తే జగన్కు ఎక్కడ పేరు వస్తుందో అని కళాశాలల నిర్మాణాన్ని అడ్డుగోలుగా చేపడుతున్నారని విమర్శించారు. పేద ప్రజల కోసం ఎప్పుడు మాట్లాడే మంత్రి నిమ్మల రామానాయుడు కూడా పిపిపి పద్ధతిని వ్యతిరేకించలేదని చెప్పారు. తమ హయాంలో గ్రామాల్లో ఎక్కువ డిస్పెన్సరీలను ప్రారంభించినట్లు మరో మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. అంతకు ముందు వైసిపి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం మాజీ ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాద్ రాజు సారధ్యంలో జరిగింది. సమావేశంలో మాజీ మంత్రి చెరుకూరి శ్రీరంగనాథ రాజు, ఎంఎల్సి కవురు శ్రీనివాస్, ఎంఎల్సి వంకా రవీంద్ర, పాలకొల్లు, భీమవరం, ఉండి నియోజకవర్గ ఇన్ఛార్జిలు గుడాల గోపి, చినిమిల్లి వెంకటరాయుడు, పివిఎల్.నరసింహ రాజు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణారెడ్డి, వైసిపి స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కర్రా జయసరిత, గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, కోరాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణలో భాగస్వాములవ్వండి : వైసిపి

ప్రజాశక్తి - ఆకివీడు

జగన్ హయాంలో ప్రభుత్వ ఆధ్వర్యాన 17 వైద్య కళాశాలలను రాష్ట్రంలో ప్రారంభించారని నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి పివిఎల్.నరసింహారాజు అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పిపిపి విధానంలో వైద్య కళాశాలలను ప్రారంభిస్తూ ప్రయివేట్పరం చేస్తుందని, ఈ విధానాన్ని వైసిపి వ్యతిరేకిస్తూ జగన్ ప్రారంభించిన కోటి సంతకాల సేకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంకాలం స్థానిక కళ్యాణ మందిరంలో పార్టీ శ్రేణులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ పట్టణ అధ్యక్షులు అంబటి రమేష్ అధ్యక్షత వహించారు. సమావేశంలో పివిఎల్ మాట్లాడుతూ తాను నియోజకవర్గంలో 50 వేల సంతకాల లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు చెప్పారు. వాటిలో 30 వేల సంతకాలు పూర్తయ్యాయని, మరో 20 వేల సంతకాలు చేయించవలసి ఉందన్నారు. సంతకాలు పూర్తి చేసి జగన్కు అందజేసి తద్వారా గవర్నర్కు అందజేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమం ప్రారంభంలో జగన్ హయాంలో ప్రారంభించిన వైద్య కళాశాలల జాబితా వివరాల పోస్టర్ను ప్రదర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, నగర పంచాయతీ ఛైర్పర్సన్ జామి హైమావతి, జిల్లా పరిషత్ సభ్యులు వేగేసిన వెంకటరాజు, నంద్యాల సీతారామయ్య, గుండా సుందర రామినాయుడు, కుంకట్ల దానయ్య, మన్నె పోతరాజు, లలితా దేవి పాల్గొన్నారు.

సైన్స్‌పై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి

ఎంఇఒ ఎస్.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఇరగవరం

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎస్.శ్రీనివాస్‌రావు అన్నారు. మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఇరగవరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. సుస్థిర వ్యవసాయం, సాగునీటి వనరుల నిర్వహణ, హరిత ఇంధనం, ఆరోగ్య పరిరక్షణ, నూతన టెక్నాలజీ ఆవిష్కరణ, నీటి సంరక్షణ నిర్వహణ, గణిత నమూనా తయారీ వంటి ఏడు అంశాలపై విద్యార్థులు నమూనాలు ప్రదర్శించారు. మండలంలో 10 ఉన్నత పాఠశాలకు చెందిన ఎంఇఒ-2 డి. ప్రసాద్‌రావు, ప్రధానోపాధ్యాయుడు కె.మునీంద్రరావు పాల్గొన్నారు.

భూ సారాన్ని పెంపొందించుకోవాలి

మండల వ్యవసాయాధికారి బి.నాగరాజు

ఆచంట: భూసార పరీక్షలు రైతులందరూ విధిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పెనుమంచిలి, కోడేరు, పెదమల్లం గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల్లో రైతుని రాజును చేసేందుకు నీటి భద్రత, ఆధారిత పంటలు, వ్యవసాయ యాంత్రీకరణ, ఫుడ్ ప్రాసెసింగ్ విధానాలతో కార్యాచరణ తయారు చేయడం జరిగిందన్నారు. టిడిపి మండల అధ్యక్షులు చిలుకూరి సీతారాం, సిద్ధాంతం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తమ్మినీడి ప్రసాద్, మండల మాజీ అధ్యక్షులు కేత మీరయ్య, బీరా నరసింహమూర్తి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగిస్తే రైతులకు ఖర్చులు తగ్గి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు.

ఎన్ఎస్ఎస్ క్యాంపులో ఉచిత వైద్యశిబిరం

గణపవరం: కొత్తపల్లిలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంపులో శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి డ్రగ్స్-సోషల్ మీడియాపై అవగాహన కల్పించారు. వైద్యశిబిరంలో విజయవాడ సిద్ధార్థ వైద్యకళాశాలకు చెందిన డాక్టర్ ఎం.సబిత మాట్లాడుతూ రక్తహీనత లేకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. యుక్తవయస్సులో వచ్చే శారీరక మార్పులను అవగాహన చేసుకోవాలని, తొందరపాటు నిర్ణయాల వల్ల భవిష్యత్ అంధకారంలో పడుతుందని చెప్పారు. యువత డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న గర్భిణులకు, వృద్ధులకు వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి మద్దాల రత్నకుమారి, మధుసూదనరావు, ఎంపిటిసి ఎం.నాగేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ జి.వెంకటరమణ, జి.వెంకట్రావు, పివి.రమేష్ పాల్గొన్నారు.

అక్రమ ఇసుక మాఫియాపై ఫిర్యాదు

ఆచంట: ఆచంట నియోజకవర్గంలో అక్రమంగా జరుగుతున్న ఇసుక మాఫియాపై మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యాన శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణకు ఫిర్యాదు చేసినట్లు వైసిపి సీనియర్ నాయకులు సుంకర సీతారామ్, కర్రి వేణుబాబు, కోట వెంకటేశ్వరరావు, గుబ్బల వీరబ్రహ్మం, జెంట్రీ శ్రీను, దంపబోయిన బాబూరావు తెలిపారు. శుక్రవారం పాలకొల్లులో వైసిపి జిల్లా సమావేశంలో బొత్స సత్యనారాయణను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఆచంటలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై మీరు చేస్తున్న పోరాటానికి పార్టీపరంగా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(చీఫ్ సెక్రటరీ)కి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై జిల్లా పార్టీ పెద్దలు, కమిటీతో మాట్లాడి పార్టీ పరంగా పోరాటం చేసేలా కార్యాచరణ రూపొందిస్తానని తెలిపారు. ఆచంట నియోజకవర్గంలో జరుగుతున్న ప్రస్తుత పరిస్థితిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. సర్పంచిలపై జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

తాడేపల్లిగూడెం: ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో విజయ్ కేతనం పదోతరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ గంటాపద్మశ్రీ ప్రసాద్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ హాజరై ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక శాతం ఉత్తీర్ణత కావాలనే ఉద్దేశంతో నిపుణులతో ఈ మెటీరియల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థి దీనిలోని పాఠ్యాంశాలను చదవటం ద్వారా అత్యధిక మార్కులు సాధించగలుగుతారన్నారు. స్థానిక ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎంఇడి, బిఇడి చేసిన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ముత్యాల అంజనేయులు, టైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి, మండల ప్రత్యేక అధికారి జెవిజె.మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, డిఇఒ, ఎంఇఒలు, కూటమి నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

జీషాన్ బిర్యానీ రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం టౌన్

విద్య, వైద్య, వాణిజ్య, వ్యాపార రంగంలో భీమవరం శరవేగంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఎన్నో వ్యాపార సంస్థలు వస్తున్నాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు అన్నారు. భీమవరం పెద్ద మసీదు సెంటర్‌లో జీషాన్ బిర్యాని రెస్టారెంట్‌ను శుక్రవారం ఎంఎల్ఎ అంజిబాబు ప్రారంభించారు. అతిథ్యానికి, మర్యాదలకు, రుచికరమైన ఆహార వంటకాలను అందించడంలో భీమవరం ముందంజలో ఉంటుందని, ఇటువంటి బిర్యాని పాయింట్‌ను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జీషాన్ బిర్యాని రెస్టారెంట్ నిర్వాహకులు మహ్మద్ షిప్ప, మహ్మద్ నవీద్ మాట్లాడుతూ తందూరి గ్రిల్, షవర్మ, నిహారి పాయ, డిజర్ట్ మా ప్రత్యేకత అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ప్రసాద్, ఎమ్‌డి నౌషాద్, షేక్ రబ్బాని, సయ్యద్ ఖాజా, మహ్మద్ గౌస్, నిజామ్, అలీషా, రెహమాన్, వసీం, షఫీ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ స్థానంలోనే కొత్తది నిర్మించాలని వినతి

నరసాపురం: శిథిలావస్థకు గురైన ఒ.హెచ్.ఆర్ వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్తది నిర్మించాలని శుక్రవారం వేములదీవి కాపులకోడు గ్రామస్తులు సర్పంచి ఒడుగు ఏసుబాబు, కార్యదర్శి అడిదెల కళ్యాణ్‌కు వినతిపత్రం అందించారు. పంచాయతీ పాఠశాలకు పాత ట్యాంక్ సమీపంలో నిర్మించాలని నిర్ణయించారు. కానీ దానిని మార్చివేసే సాధారణ సమావేశంలో ఎజెండాలో పెట్టి వాటర్ ట్యాంకర్‌ను ఆదివారం మార్కెట్ వద్దకు తరలించడం వల్ల ఈ ప్రాంతంలో తాగునీటి కోసం ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకర్ స్థానంలోనే కొత్తది నిర్మించాలని సర్పంచులను విన్నవించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ డే సందర్భంగా ముగ్గుల పోటీలు

పాలకొల్లు: పాలకొల్లు ఎస్‌సిహెచ్‌బిఆర్‌ఎమ్ ఆఫ్ మహిళా కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యాన వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా ముగ్గుల పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కళాశాల ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 'ఎయిడ్స్ డే' అవగాహనను ప్రధాన అంశంగా తీసుకొని విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబించారు. ఎర్ర రిబ్బన్ గుర్తు, అవగాహన సందేశాలు, ఆరోగ్య చైతన్య అంశాలను ప్రతిబింబించేలా రంగురంగుల ముగ్గులను తీర్చిదిద్దారు. అదే విధంగా, వక్తృత్వ పోటీల్లో 'ఎవేర్నెస్ ఈస్ ద బెస్ట్ వ్యాక్సిన్' అనే ప్రధాన అంశంపై విద్యార్థులు సమాజంలో అపోహలను నివారించే సందేశాలతో చైతన్యం కలిగించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను అభినందించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎఎస్ విధానంలో ఆక్వా ఉత్పత్తుల సాగు

రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రమా శంకర్ నాయక్

పెనుమంట్ర : మండలంలోని పొలమూరులో ఆదర్శ రైతు గంటా సాయి వినూత్న పద్ధతుల్లో ఆక్వా సాగు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. పెనుమంట్ర గ్రామానికి చెందిన ప్రముఖ కొబ్బరి వ్యాపారి గంటా రామ దుర్గారావు తనయుడు వెంకట సాయిరామ్ సింగపూర్‌లోని బయో టెక్నాలజీ అనుసంధానం చేస్తూ ఇక్కడ ఆక్వా సాగును ఆరంభించారు. దేశంలోనే తొలిసారిగా మండలంలోని పొలమూరులో బయోటెక్నాలజీ ఆర్ఎ సిస్టం ద్వారా వినూత్న సాగు చేస్తూ ఆక్వా రంగంలోని అగ్రగామిగా నిలుస్తున్నారు. ఆర్ఎఎస్(రీసర్క్యులేట్ ఆక్వా కల్చర్ సిస్టం) ఆక్వా సాగు క్షేత్రాన్ని రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రమా శంకర్ నాయక్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. క్షేత్రస్థాయిలో రొయ్యల సాగుతో పాటు కొరమీను చేపల సాగు ఆశాజనకంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆయన వెంట అసిస్టెంట్ మత్స్యశాఖ డైరెక్టర్ లక్ష్మణరావు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నరేష్, మత్స్యశాఖ ఎడిఎ ఆర్‌విఎస్.ప్రసాద్, ఎఫ్‌డిఒ శ్రీనివాస్, ఆదర్శ రైతు గంటా వెంకట సాయి రామ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

అంటరానితనంపై పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే

ప్రజాశక్తి - భీమవరం టౌన్

మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యాన క్విట్ ఇండియా స్థూపం వద్ద నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం త్రిమూర్తులు మాట్లాడుతూ వెనుకబడిన కులాలు అగ్ర వర్ణాల చేతుల్లో నలిగిపోతున్న తరుణంలో పూలే ఒక ఆశాజ్యోతిలా వచ్చి వారు పడుతున్న కష్టాలను తన కష్టాలుగా భావించి ఎన్నో ఉద్యమాలు చేసి అణగారిన వర్గాలను రక్షించారని తెలిపారు. క్విట్ ఇండియా స్థూపం పున్ణ నిర్మాణ కమిటీ సభ్యులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, మైలబత్తుల ఐజాక్ బాబు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషిచేశారని, సామాజిక సంస్కరణోద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తని అన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు గొలగాని రమేష్, టివివి.ప్రసాద్, యలమంచిలి శ్రీనివాస్, అంగర వెంకట్, ఎస్‌కె.చాన్ భాషా పాల్గొన్నారు.

భీమవరం టౌన్‌లో..

గణపవరం : అంటరానితనం, కులవివక్షపై తన జీవితాంతం పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే అని ఎల్ఐసి నాయకులు పివిఆర్.సుబ్రహ్మణ్యం అన్నారు. జ్యోతిరావు పూలే 138వ వర్ధంతి సందర్భంగా జల్లికాకినాడలో శుక్రవారం వర్ధంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పూలే సేవలు కొనియాడారు. కార్యక్రమంలో కేశవరం సొసైటీ ఛైర్మన్ ఇందుకూరి చక్రవర్తి రాజు, గ్రామ వైస్ సర్పంచి బొక్కా రంగారావు, పంపన శ్రీనివాస్, రావుపాల సూర్యనారాయణ, పంపన మురళీ, స్థానికులు పాల్గొన్నారు.

నరసాపురం : జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన మహాత్మా జ్యోతి రావ్ పూలే 135వ వర్ధంతిని శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాస్ నివాసంలో నిర్వహించి పూలేకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ పూలే గొప్ప సామాజిక సంఘ సంస్కర్త, నిమ్న జాతుల అభివృద్ధికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తన జీవిత భాగస్వామి అయిన సావిత్రి బాయి పూలేను విద్యావంతురాలుగా, భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయిని అవ్వటానికి జ్యోతి రావ్ పూలే సహకారం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సందక రామకృష్ణ, మోకా శంకర్, వాక వరలక్ష్మి, దొంగ మురళీ, కట్టుంగ నరేష్, కోలా కనకరాజు, అద్దంకి భాస్కర్, కొమ్ము వెంకట్రావు, యేసు గొర్ల దుర్గాప్రసాద్, మానేం గోవిందరాజు, కామడి గంగాద్రి పాల్గొన్నారు.

పాలకొల్లు : మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆర్.కృష్ణయ్య జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యాన పాలకొల్లులో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూలే చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన విశిష్టతను సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేష్ భవాని కొనియాడారు. ఈ సందర్భంగా నరసాపురం డివిజన్ అధ్యక్షులుగా బూరబత్తుల రాంబాబు, పట్టణ మహిళ ప్రధాన కార్యదర్శిగా ఇస్సాకు నాగలక్ష్మిని, పట్టణ సహాయ కార్యదర్శిగా బండి శ్రీనివాసరావులను నియమిస్తూ నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోరుకొండ సుబ్బారావు, శిడగం రవిశేఖర్, అంగర దేవకుమార్ ఉన్నారు.

మొగల్తూరు : అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు కృషిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆరోగ్య వర్షిని ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు అన్నారు. మొగల్తూరులోని గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని ట్రస్ట్ ఆధ్వర్యాన నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దపాటి వర్మ, సింగ్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

ఉండి: మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను కెవిపిఎస్ ఆధ్వర్యాన మండలంలోని పాందువ్వ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి మాట్లాడుతూ స్త్రీ అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని కొనియాడారు. కెవిపిఎస్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గోపాలం, విద్యార్థులు పాల్గొన్నారు.



వినతి అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయించాలి

కేంద్ర మంత్రికి యుటిఎఫ్ నేతల వినతి

భీమవరం : ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మను యుటిఎఫ్ నేతలు కోరారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో యుటిఎఫ్ నేతలు శుక్రవారం రాత్రి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్ పేరుతో నోటిఫికేషన్ ఇచ్చి ఆ పరీక్ష ఉత్తీర్ణత అవ్వకపోతే ప్రమోషన్లు లేవని చెబుతున్నారన్నారు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయలేకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని చెప్పారు. దీనిని యుటిఎఫ్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని దీనిలో భాగంగా కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందించినవారిలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిఎస్.విజయరామరాజు, ఎకెవి.రామభద్రం, జిల్లా గౌరవ అధ్యక్షులు పట్టాభిరామయ్య, కోశాధికారి పి.క్రాంతికుమార్, జిల్లా కార్యదర్శులు కె.రామకృష్ణ ప్రసాద్, మండల బాధ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఆకివీడు : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో పొందాలని చెరుకుమిల్లి రైతు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కనుమూరు రామకృష్ణంరాజు అన్నారు. మండలంలోని చెరుకుమల్లి రైతు వ్యవసాయ సహకార పరపతి సంఘం(రూరల్ బ్యాంక్) ఆధ్వర్యాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. బ్యాంకు ప్రాంగణంలో చెరుకుమిల్లి, అయిభీమవరం రైతు సేవా కేంద్రంలోనూ ఈ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ మద్దతు ధర కన్నా తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని సూచించారు. మధ్యవర్తులు దళారుల వద్ద నష్టపోవద్దన్నారు. ఏవిధమైన సలహా అవసరమైన వ్యవసాయాధికారులు లేదా రూరల్ బ్యాంక్‌లో కానీ టోల్ ఫ్రీ నెంబర్ 1967లో గాని సంప్రదించవచ్చునని చెప్పారు.

కుక్కల నుండి కాపాడాలని వినతి

పెనుగొండ: మండలంలోని దేవ గ్రామంలో గ్రామ సింహాలు గద్దిస్తున్నాయి. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా తిరుగుతూ స్థానిక ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈమధ్యకాలంలో ఆరుగురు వ్యక్తులపై దాడి చేసి కరవడంతో స్పందించిన గ్రామస్తులు గ్రామ సర్పంచి, కార్యదర్శికు వినతిపత్రం శుక్రవారం అందించారు. ఈ దాడిలో గాయపడిన వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకున్నారు. పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్కూల్‌కి వెళ్లిన విద్యార్థులు, వివిధ అవసరాల నిమిత్తం బయటకు వస్తున్న ప్రజల వెంట కుక్కలు పడడంతో వెను తిరగాల్సి వస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల బారి నుంచి రక్షణ కల్పించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

ఎస్ఐకి రివార్డ్

ఆకివీడు : ఆకివీడు ఎస్ఐ హనుమంతు నాగరాజుకు అభినందన పురస్కారం (రివార్డు) లభించింది. ఈమేరకు శుక్రవారం సాయంత్రం ఎస్ఐ నాగరాజు వివరాలు తెలిపారు. భీమవరం స్టేషన్‌లో సైబర్ క్రైమ్ కేసు గత నెలలో నమోదైంది. ఈ కేసులో భాగంగా డిజిటల్ అరెస్ట్ పేరిట అంతర్జాతీయ ముఠాపై దర్యాప్తు చురుగ్గా సాగింది. దర్యాప్తు బృందం సభ్యులను అరెస్టు చేసింది. ఈ దర్యాప్తు బృందంలో ఎస్ఐ నాగరాజు సభ్యులుగా పనిచేశారు. మరో కేసు గత సంవత్సరం ఎండగండిలోని బాక్స్ మర్డర్ కేసులో సైతం నాగరాజు దర్యాప్తు బృందం సభ్యులుగా ఉన్నారు. ఈ రెండింట్లోనూ ఆయన చురుకైన పాత్ర పోషించి కేసు కొలిక్కి రావడంలో ప్రముఖ పాత్ర పోషించినట్లు అభినందించారు. ఈమేరకు ఎస్ఐకి ఎస్‌పి అద్నాన్ నయీం అస్మి రివార్డుతో పాటు ప్రశంసా పత్రం అందజేసినట్లు చెప్పారు. ఎస్ఐకి రివార్డు దక్కటం పట్ల ఆయనను పలువురు అభినందించారు.

విద్యార్థులు మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - తణుకు

ఒక అమ్మలా లాలించి, గద్దించి విద్యార్థులకు చదువు ఎంతో ఉపయోగమో, భవిష్యత్తు ఎలా ఉంటుందో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం తణుకు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ సెల్ ఫోన్ చూస్తున్నారా, సెల్ ఫోన్‌లో ఏం చూస్తున్నారు అని ప్రశ్నించారు. మీలో చాగంటి కోటేశ్వరరావు రచించిన 'విలువల విద్య' పాఠాలను ఎంతమంది చూశారు అని కూడా ప్రశ్నించారు. సెల్ ఫోన్ కొద్ది సమయం చూడటంలో ఏ విధమైన తప్పు లేదని, విజ్ఞానాన్ని పెంచుకునే విషయాలను తెలుసుకోవడానికి మాత్రమే సెల్ ఫోన్ వినియోగించాలన్నారు. తప్పుగా ఉండే వాటికి ఎట్టి పరిస్థితుల్లో ఆకర్షితులు కాకూడదని, అవి మీ జీవితాన్ని అగాధంలోకి నెట్టేస్తాయన్నారు. చదువుకునే వయసులో ఆలోచన ధోరణి మారితే జీవితంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటారని, చదువు పైనే శ్రద్ధ ఉంచి భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ ఖతీబ్ కౌసర్ భానో, డిఇఒ ఇ. నారాయణ, ఎంఇఒ బి.ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు కె.పద్మావతి, తహశీల్దార్ డివిఎస్.అశోక్ వర్మ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారం

ప్రమాణస్వీకారం చేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి - కాళ్ల

మంచి సంకల్పంతోనే దేవాలయాల అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. మండలంలోని కాళ్లకూరు గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకారం చేశారు. ఛైర్మన్‌గా అడ్డాల శివరామ రాజు, సభ్యులుగా నడింపల్లి వెంకట రామరాజు, ఎం.తిరుమల లక్ష్మి నరసింహ శ్రీకాంత్, తుమ్మపూడి లక్ష్మి, యాతం వెంకట సుబ్బారావు, ఉగ్గళ్ల లక్ష్మణరావు, యిర్రింకి జగన మోహన కృష్ణ, లంక శశి రేఖ, కట్టా భువనేశ్వరి, చిటికిన అనంతలక్ష్మి, ఎత్తుల అప్పలసూరమ్మ, ఎక్స్ ఆఫీసియో మెంబెర్‌గా ఎస్‌టికెఎస్.అప్పలాచార్యులు, దేవాదాయ ధర్మదాయశాఖ ఎన్నికల అధికారి తోట శ్రీనివాసరావు చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన చైర్మన్‌గా నియమితులైన అడ్డాల శివరామరాజు మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు, ఎపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజులు, పద్మావతి కోనేరు వద్ద గల కొత్తపల్లి వారి వీధిలో జిందాల్ పవర్ లిమిటెడ్ వారి సహకారంతో సిఎస్ఆర్ ఫండ్స్ రూ.33 లక్షలతో ఏర్పాటు చేయుచున్న మంచినీటి పైప్‌లైన్‌కు శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. నూతనంగా నిర్మిస్తున్న అన్నసంతర్పణ భవన పరిశీలన, వంటశాల, నూతన గదుల శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ ఎం.అరుణ్ కుమార్, జుత్తిగ నాగరాజు, కోరా రామూర్తి, గ్రామ సర్పంచి సాదు శ్రీదేవి శ్రీనివాస్, ఎంపిటిసి డి.కరుణమ్మ, డాక్టర్ దాట్ల వెంకట రామరాజు, మంతెన పెద్ద నరసింహరాజు, హాట్ లయన్స్ బాబు, అడ్డాల నాగరాణి, ఆరేటి వెంకట రత్నప్రసాద్(తాతా పండు) పాల్గొన్నారు.

ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై విస్తృత పోరాటాలు

నేడు, రేపు సిఐటియు జిల్లా మహాసభ

సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు

ప్రజాశక్తి - వీరవాసరం

జిల్లాలో ఉద్యోగ, కార్మికుల సమస్యలపై చర్చించి విస్తృత పోరాటాలు నిర్వహించేందుకే సిఐటియు జిల్లా మహాసభలు పెనుగొండలో 29, 30 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు అన్నారు. నవుడూరు బజారు జట్టు కార్మికుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆంజనేయులు మాట్లాడుతూ గత మూడేళ్ల కాలంలో ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై జరిగిన పోరాటాలను సమీక్షించి రానున్న కాలంలో అన్ని తరగతుల ఉద్యోగుల, కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి పోరాటాలు రూపకల్పన చేస్తామని అన్నారు. రైస్ మిల్లు, బజార్ జట్లు, గొడౌన్స్ జట్లు, భవన నిర్మాణ కార్మికులు, స్కీం వర్కర్లతోపాటు సంఘటిత రంగంలో ఉన్న ఉద్యోగుల సమస్యలపై చర్చిస్తామని తెలియజేశారు. స్కీమ్ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. స్కీం వర్కర్లలో 70 శాతం మంది పేదలే ఉన్నారని తెలియజేశారు. బజారు జట్టు కార్మికులు మండల కేంద్రాలలో, పట్టణ ప్రాంతాలలో అత్యధిక సంఖ్యలో ఉన్నారని, చట్టపరంగా వారికి అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం రకరకాల స్కీములు పెట్టినప్పటికీ ఎక్కువ మంది కార్మికులకు అందడం లేదని తెలియజేశారు. భవననిర్మాణ కార్మికులు అన్ని పట్టణాల్లోనూ, మండల కేంద్రాల్లోనూ పెద్ద సంఖ్యలో ఉన్నారని, సంక్షేమ బోర్డు ద్వారా అందే ఫలాలు ఎక్కువ మందికి అందడం లేదన్నారు. ఈ సమస్యలన్నిటిపై అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్నామని, వినతి పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు, లక్షల మంది లబ్ధిదారులు ఉన్నట్టు ప్రభుత్వం ఒకపక్క లెక్కలు చెబుతుందని కానీ అత్యధిక మందికి ఎందుకు అందట్లేదనే విషయాన్ని పరిశీలించుకోవాలని తెలియజేశారు. వీటన్నిటిపైన మహాసభలో చర్చ జరుగుతుందన్నారు. మహాసభకు జిల్లా నలుమూలల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. రాష్ట్ర నాయకులు వి.ఉమామహేశ్వరరావు, కె.ఉమామహేశ్వరరావు, డిఎన్‌విడి.ప్రసాద్ తదితరులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో గిద్ద శ్రీను, నాగరాజు కనకరాజు, శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి గ్రీవెన్స్ డే

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

క్షేత్రస్థాయిలో ప్రజల ప్రధాన సమస్యలను తెలుసుకునేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అలంపురంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొలిశెట్టి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అధ్వానంగా ఉన్న రహదారులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో పడమరవిప్పరు, రాచర్ల కొండేపాడు, జగన్నాధపురం రోడ్లను నూతనంగా నిర్మించారని తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజు ప్రజా సమస్యలపై స్పందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పి.మల్లికార్జున్, తహశీల్దార్ రాజరాజేశ్వరి, సొసైటీ ఛైర్‌పర్సన్ పాడిచర్ల ప్రసాద్, రూరల్ సిఐ రవికుమార్ పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : ప్రజల సమస్యలను తెలుసుకుని తక్షణం వాటి పరిష్కారానికి అడుగులు వేసేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని చేపట్టామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. శుక్రవారం భీమవరం టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. 23 అర్జీలను స్వీకరించామని తెలిపారు. ప్రజల నుంచి అందిన వివిధ సమస్యలపై స్పందించి పై అధికారులు, ఎంఎల్ఎ అంజిబాబు దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. గ్రీవెన్స్ డేకి వచ్చే ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి భరోసా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, మండల అధ్యక్ష కార్యదర్శులు గణపతి, సీతారామ్, కోళ్ల నాగబాబు, పామర్తి వెంకట్రామయ్య, వీరవల్లి శ్రీనివాస్, వేండ్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

నరసాపురం : నరసాపురం పట్టణ టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్)ను ఏర్పాటు చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు విని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ పెరుగుతున్న ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వాటిని తక్షణం పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ఈ వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నరసాపురం ఎఎంసి ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మహిళ కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, సంకు భాస్కర్‌నాయుడు, కొప్పాడ రవి, మౌలాలి, కొలచన పద్మ, కోరాడ పాపారావు పాల్గొన్నారు.



నరసాపురంలో వినతిని అందుకుంటున్న రామరాజు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ఆచంట: వృద్ధులను, అభాగ్యులను ఆదుకోవడంలో ఆనందం వెలకట్టలేనిదని ఆచంట మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సజ్జా నారాయణ అన్నారు. మానవత ఆధ్వర్యాన శుక్రవారం ఆచంట, కొడమంచిలి, వల్లూరు, వేమవరం, పెనుమంచిలి గ్రామాల్లోని సుమారు 125 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆచంట మండల శాఖ అధ్యక్షులు సజ్జా నారాయణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని, అభాగ్యులను సరైన సమయంలో ఆదుకోవడంలో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. సంస్థ గౌరవ డైరెక్టర్ కొల్లేపర వెంకన్న బాబు, జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ సభ్యులు బుద్ధిరాజు విద్యాసాగర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు నెక్కంటి శివన్నారాయణ, పర్యావరణ పరిరక్షణ ఛైర్మన్ కుక్కల లీలా ప్రసాద్, శ్రీవాసవీ పెనుగొండ రీజియన్ కన్వీనర్ నంబూరి అంజిబాబు, డైరెక్టర్స్ బోర్డు ఛైర్మన్ వేండ్ర శ్రీనివాస్, కన్వీనర్ కొమ్మన పెద్ది సూర్యనారాయణ మూర్తి శర్మ, పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

టిడ్కో ఇళ్లకు బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని, నిర్వాసితులకు సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కర్రి నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యాన గురువారం రాత్రి టిడ్కో ఇళ్ల ప్రాంతంలో ధర్నా నిర్వహించారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలని, అర్హులైన వారందరికీ కూటమి ఇచ్చిన హామీలు మేరకు స్థలాలు, అయిదు లక్షలు రూపాయలు సహాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో శ్యామల, సత్యవతి, నాగమణి, ఉమాదేవి, విజయ్‌కుమారి, లక్ష్మి, విరజ, గంగా లక్ష్మి, దుర్గమ్మ, నాంపల్లి లక్ష్మి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK M N SULTHANABEGUM D/o SHAIK AKBAR BASHA R/o Door No 14-5-9, Pension line, Near A R D G K School, Eluru, Andhra Pradesh, 534005 have changed my name to MOHAMMED NABIUNNISA. Hence forth I am being called as MOHAMMED NABIUNNISA for all purposes.

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE, AT VISAKHAPATNAM
O.S. 161 /2024

Between:
Sri Sithiri Simhachalam ...Plaintiff
And:
Sri D.S.C. Kumar Raja ...Defendant
To:
Defendant:
Sri D.S.C. Kumar Raja, S/o Late Gopalakrishna, Resident of House No.3-157, Bapulapadu Post Office and Mandal, Hanuman Junction, Eluru District -521105

NOTICE

Please take summons that the above named Plaintiff has instituted the above suit against the defendant for recovery of amount due under the promissory note and for other reliefs, and the same stands posted to 29.12.2025 for your appearance on that day at 10-30 AM. You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte.

(N. SESHU KUMAR)
Advocate
Flat No.203 &204
R.K. Towers,
Krishna Gardens,
Visakhapatnam

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL SENIOR CIVIL JUDGE, AT VISAKHAPATNAM
I.A.212 /2024 IN O.S. 161 /2024

Between:
Sri Sithiri Simhachalam ... Petitioner/Plaintiff
And:
Sri D.S.C. Kumar Raja ...Respondent/Defendant
To
Respondent :
Sri D.S.C. Kumar Raja, S/o Late Gopalakrishna, Resident of House No.3-157, Bapulapadu Post Office and Mandal, Hanuman Junction, Eluru District -521105.

NOTICE

Please take notice that the above named petitioner has instituted the above suit against the respondents for recovery of amount due under the promissory note and for other reliefs, in which the IA.212/2024 is coming up for issuance of notice and the same stands posted to 29.12.2025 for your appearance on that day at 10.30 AM. You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte.

(N. SESHU KUMAR)
Advocate
Flat No.203 &204
R.K. Towers,
Krishna Gardens,
Visakhapatnam

CHANGE OF NAME

I, NAKKA AMMAJI W/o. Nakka Venkateswara Rao alias Nakka Venkatesh, D.No.7-116, Vedangi Palem Post, Poduru Mandal, W.G.Dt. A.P. I have changed my name from NAKKA ESTHER RANI (Old name) to NAKKA AMMAJI (New name) hence forth I am being called NAKKA AMMAJI W/o. Nakka Venkateswara Rao alias Nakka Venkatesh for all purposes.

AKIVEEDU NAGARPANCHAYAT
EXPRESSION OF INTEREST

Roc.No.136/2025/F1. Dated.28-11-2025

The Akiveedu Nagarpanchayat has decided to hire an agency, Where the agency collects the chicken waste form all chicken shops in Akiveedu Nagarpanchayat, transport it to their safe disposal facility. In this regard, the Akiveedu Nagar panchayat invites private sector parties / agencies either individually or in consortium to submit non-binding Expressions of Interest (EOI) with regard to the proposed work.

Interested bidders can obtain EOI document form Public Health Department, Akiveedu Nagar panchayat office and submit their proposals in office tender box tender bids from 01-12-2025 at 11.30 AM onwards.

1.Last date / time of submission of tenders : 09-12-2025 at 2.00 PM.
2.Date / time of opening of tenders : 09-12-2025 3.00 PM.
3.For Further details contact : Commissioner, Akiveedu Nagar panchayat, West Godavari District, A.P.
E.mail: akiveedunagarpanchayat@gmail.com, Phone: 9441554604

Sd/- Commissioner, Akiveedu Nagarpanchayat